సమస్యలుంటే చెప్పండి.. పరిష్కరిస్తా..

కార్పొరేటర్ రవిచారి హామీ

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: చిక్కడపల్లిలో నెల కొన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని రాంనగర్ డివిజన్ కార్పొరేటర్ కె.రవిచారి తెలిపారు. చిక్కడపల్లిలో డ్రైనేజీ సమస్యలపై స్థాని కుల ఫిర్యాదులు అందుకున్న కార్పొరేటర్ రవిచారి అక్కడకు చేరుకొని డ్రైనేజీ సమస్యను పరిశీలిం చారు. వెంటనే సంబంధిత జలమండలి అధికారు లతో మాట్లాడి పరిష్కరించాలని కోరారు. అనం తరం ఆయన మాట్లాడుతూ డివిజన్‌లో ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకురా వాలని, పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు గుండగోని భరత్‌గౌడ్, నాయకులు నరేష్, రాజేష్, భరత్‌భూషణ్ తదితరులు పాల్గొన్నారు.



చిక్కడపల్లిలో డ్రైనేజీ సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రవిచారి

ఉచిత వైద్యశిబిరాలతో పేదలకు మేలు



వైద్య శిబిరంలో పాల్గొన్న డాక్టర్లు, సిబ్బంది

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: ఉచిత వైద్యశిబిరాలతో పేదలకు ఎంతో మేలు జరుగుతుందని మాతావా కర్స్ క్లబ్ నల్లకుంట అధ్యక్షుడు వై.మురళీధరుడు, గవర్నర్ ఎలెక్ట్ లింగప్రకాశ్ అన్నారు. శుక్రవారం పద్మ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో మాతావాకర్స్ క్లబ్, పద్మ కాలనీ హౌసింగ్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యం లో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. యశోద ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన ఈ వైద్యశిబిరంలో గుండె సంబంధిత వ్యాధులతోపాటు బీపీ, షుగర్, ఎత్తు, బరువు, 2డి ఎకో తదితర వైద్య పరీక్షలు నిర్వహించారు. క్లబ్ సలహాదారులు కేశవ రావు, దేశ్‌పాండే, వై.బి.నర్సింహ్మ అవతారం, డాక్టర్ రాములు ప్రారంభించిన ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు రామలింగేశ్వర్‌రావు, కార్యదర్శి అల్లాడి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు విశ్వనాథ శాస్త్రి, మారం సురేష్‌బాబు, డాక్టర్ నీలా శ్రీధర్, వెంకట్, కోశాధికారి నీలా ఉదయ్‌చంద్, డైరెక్టర్లు శ్రావణ్‌కు మార్, హేమంత్‌కుమార్, వేణుగోపాల్‌తోపాటు యశోద ఆసుపత్రి డాక్టర్ షిరీన్, ఎస్.సురేష్, మౌలిక, సారిక తదితరులు పాల్గొన్నారు. అనంతరం నిర్వాహకులను సన్మానించారు.

సగర కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి

అఖిల భారత సగర మహాసభ అధ్యక్షుడు విజయేంద్ర సాగర్ విజ్ఞప్తి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: తెలంగాణ సగర ఫెడరేషన్‌కు బదులుగా సగర కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి దానికి పాలకవర్గాన్ని నియమిం చాలని అఖిల భారత సగర మహాసభ అధ్యక్షుడు శెనిశెట్టి విజయేంద్ర సాగర్, ప్రధాన కార్యదర్శి రాచ కొండ హన్మంతుసాగర్, కోశాధికారి చాతిరి పార్థ సారధి సాగర్ కోరారు. శుక్రవారం చిక్కడపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సగర మహాసభలోని కొంతమంది కార్యవర్గం అనుమతి లేకుండా ప్రత్యేక సమావే శాన్ని ఏర్పాటు చేసుకొని ఎన్నికలు నిర్వహిస్తామని ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. సగర మహాసభ ప్రస్తుత కమిటీ రిజిస్ట్రేషన్ ఆఫ్ సొసైటీస్‌లో రెన్యూవల్ చేసిన చట్టబద్ధత కలిగిన సంస్థ అన్నారు. తమ కమిటీ యథావిధిగా కొనసాగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో సగర మహాసభ నాయకులు రాజే షసాగర్, శ్యామ్, శ్రీనివాస్, విజయ్‌కుమార్, సుధాకర్, నర్సింగ్‌రావు, మంజుల, శైలజ, వేణుగో పాల్‌సాగర్‌లు పాల్గొన్నారు.

రాజ్‌పుత్ బొందిలి సమాజాన్ని ఓబీసీలో కలపాలి



లక్ష్మణ్‌కు వినతిపత్రం అందజేస్తున్న రాజ్‌పుత్ బొందిలి సమాజం ప్రతినిధులు

ముషీరాబాద్: రాజ్‌పుత్ బొందిలి సమాజాన్ని ఓబీసీ జాబితాలో కలపాలని కోరుతూ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్‌కు అఖిల భారతీయ క్షత్రియ మహాసభ ప్రతినిధులు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం క్షత్రియ మహా సభ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ విజయ్‌సింగ్, రాష్ట్ర అధ్యక్షుడు ఉదయ్‌సింగ్ మాట్లాడుతూ పేరుకే రాజ్‌పుత్‌లు అయినా విద్యా, ఉద్యోగ, ఉపాధి విష యాలలో అట్టడుగు స్థాయిలో ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ మహాసభ ప్రతినిధులు అజయ్‌సింగ్, శక్తిసింగ్, రవికిరణ్‌సింగ్, పవన్, మహేందర్, పద్మిని, చందు తదితరులు పాల్గొన్నారు.

మున్నూరుకాపు అభ్యర్థుల గెలుపే ధ్యేయం

కాచిగూడ: ప్రధాన రాజకీయ పార్టీల నుంచి లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న మున్నూరుకాపు అభ్య ర్థులను గెలిపించుకుంటామని రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వర్ రావు అన్నారు. శుక్రవారం మహాసభ ప్రతినిధులు బాగ్అంబర్‌పేటలో కాంగ్రెస్ సీనియర్ నేత వి.హన మంతరావును కలిసి సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ గెలుపు కోసం కృషి చేస్తామని తెలి పారు. పార్టీల కతీతంగా మున్నూరుకాపు అభ్యర్థు లను గెలిపించడమే లక్ష్యంగా మహాసభ కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ ఓబీసీ విభాగం రాష్ట్ర వైస్ చైర్మన్ కట్టెల సుభాష్, మహా సభ నేతలు తదితరులు పాల్గొన్నారు.



వీహెచ్‌ను కలిసిన వెంకటేశ్వర్‌రావు తదితరులు

చంద్రన్నతో న్యూడెమోక్రసీ కమిటీల తెగదెంపులు



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్‌రావు

ముషీరాబాద్: సీపీఐఎంఎల్ (న్యూ డెమోక్రసీ) అఖిల భారత ప్రధాన కార్యదర్శి చంద్రన్నతో తెగ దెంపులు చేసుకుంటున్నట్లు ఆ పార్టీ తెలంగాణ, ఆం ధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీలు శుక్రవారం ప్రకటించాయి. ఈ నెల 24న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కమిటీలు, జిల్లా కమిటీలకు చెందిన 104 మంది సభ్యులతో జరిగిన జనరల్ బాడీ సమావేశం ఈ మేరకు ఏకగ్రీవంగా తీర్మానించినట్లు తెలిపాయి. ఈ మేరకు శుక్రవారం విద్యానగర్‌లోని పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో నేతలు సాదినేని వెంకటేశ్వర్‌రావు, చిట్టిపాటి వెంకటే శ్వర్లు, కె.గోవర్ధన్, వి.సంధ్య, ఎం.శ్రీనివాస్‌ల మాట్లాడుతూ ఉద్యమ సమన్వయం కోసం ఉభయ రాష్ట్రాలకు చెందిన ఐదుగురు సభ్యులతో కోఆర్డినే షన్ కమిటీ ఏర్పాటు చేసుకున్నామని, దానికి సాధినేని వెంకటేశ్వర్‌రావు కన్వీనర్‌గా వ్యవహ రిస్తారని తెలిపారు. చంద్రన్న తన సుదీర్ఘ విప్లవకర జీవితం నుంచి వైదొలిగి వ్యవహరిస్తున్నారని, ఇటీ వల గుంటూరులో నాదెళ్ల బ్రహ్మయ్య హత్య ఇం దుకు పరాకాష్టగా ఉందన్నారు. తాము కూడా న్యూడెమోక్రసీ పేరుతోనే కొనసాగుతామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జి.అనురాధ, మామిడాల్ల భిక్షపతి, రణధీర్ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదంలో కాలిన కారు, విద్యుత్ కేబుల్



అగ్ని ప్రమాదంలో కాలిన కారు



కాలిన విద్యుత్ కేబుల్

నల్లకుంట: అనుమానా స్పదస్థితిలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఓ కారు కాలి పోయిన సం ఘటన నల్ల కుంటలో వెలుగుచూసింది. నల్లకుంట తిలక్‌నగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి సమీపంలో గల శాంతి అపార్ట్‌మెం ట్ ఎదురుగా ట్రాక్‌ను ఆనుకుని నిత్యం కొన్ని వాహ నాలు నిలిపి ఉంచుతారు. ఇక్కడ చాలాకాలంగా ఓ పాత మారుతి కారు పార్కు చేసి ఉంది. ఈ క్రమం లో శుక్రవారం తెల్లవారుజామున ఆ కారుకు మం టలు అంటుకోవడంతో అది పాక్షికంగా కాలిపోయిం ది. పక్కనే ఉన్న విద్యుత్ కేబుల్ కూడా కాలిపోయిం ది. విషయం తెలుసు కున్న అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజ న్‌తో అక్కడకు చేరుకుని మంటలను ఆర్పివేశారు. గుర్తు తెలి యనివ్యక్తులు సిగరెట్ లేదా బీడీ కాల్చి ఆ పీకలు అక్కడ పడవేసి ఉంటారని, లేదా ఆ పక్కనే ఉన్న విద్యుత్ కేబుల్ ద్వారా షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు అంటుకుని ఉంటాయని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై ఎవరు కూడా పోలీసులకు ఫిర్యాదు చేయకపోవడం గమనా ర్హం. కాగా, విద్యుత్ శాఖ అధికారులు కాలిపోయిన కేబుల్‌కు మరమ్మతు చేపట్టారు.

క్రీస్తు సందేశం స్ఫూర్తిదాయకం

హెబ్రోన్‌లో గుడ్ ఫ్రైడే వేడుకలు



యేసు క్రీస్తు సిలువ నాటక ప్రదర్శనను తిలకిస్తున్న ప్రజలు

చిక్కడపల్లి: గోల్కొండ క్రాస్‌రోడ్డులోని పవిత్ర మైన హెబ్రోన్ చర్చిలో శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా సువార్త ర్యాలీ నిర్వహించారు. హెబ్రోన్ చర్చ్ సొసైటీ అధ్యక్ష, ప్రధాన కార్యద ర్శులు పీజే కురియన్, ఆర్.వీరాచారి ఆధ్వ ర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సం ఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ యేసు క్రీస్తు త్యాగాన్ని, ధైర్యాన్ని గుర్తు చేసుకున్నారు. శాం తి, కరుణ సందేశాలతోపాటు క్రీస్తు నేర్పిన సేవ, దయ, సోదరభావం ఎప్పటికీ మానవా ళికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అన్నారు. క్రీస్తు త్యాగాల జ్ఞాపకంగా గుడ్‌ఫ్రైడే వేడుకలను క్రైస్తవులు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా చిక్కడపల్లి, ముషీరాబాద్, చిక్కడపల్లి ట్రాఫిక్ పోలీసులకు చర్చి నిర్వాహకులు కృత జ్ఞతలు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే

ముషీరాబాద్: గుడ్‌ఫ్రైడేను పురస్కరించుకొని రాంనగర్‌లోని సెయింట్ పాయిస్ స్కూల్ ప్రాంగణంలో సెయింట్ ఫ్రాన్సిస్ ఆఫ్ ఆసెస్ చర్చి ఆధ్వర్యంలో యేసు ప్రభువును సిలువ చేసే నాటికను ప్రదర్శించారు. అనంతరం క్రైస్తవులు సామూహిక ప్రార్థనలు నిర్వహించి భక్తిగీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఫాదర్‌లు ప్రవీణ్ డిసౌజా, చిన్నప్ప తదిత రులు పాల్గొన్నారు.



హెబ్రోన్ చర్చి నుంచి సువార్త ర్యాలీ నిర్వహిస్తున్న క్రైస్తవ సోదరులు



ర్యాలీలో పాల్గొన్న క్రైస్తవ సోదరులు



సిలువ మోస్తున్న యేసు క్రీస్తు



యేసును కొరడాతో కొడుతున్న దృశ్యం



ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



గుడ్‌ఫ్రైడే సందర్భంగా దైవ సందేశాన్ని అందిస్తున్న పాస్టర్లు



అంబర్‌పేట అలీకేఫ్ చౌరస్తాలోని చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



సందేశం అందిస్తున్న సీఎస్ మూర్తి

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

అంబర్‌పేట్: నూతన విద్యుత్ కనెక్షన్‌లు ఇవ్వడం కోసం శనివారం ఉదయం అరగంట పాటు విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతుం దని ఏడీఈ శీనయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయిబాబా ఆలయం 11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో సిండికేట్ బ్యాంక్ లైన్, సాయిబాబా కాలనీ, సాయిబాబా ఆలయ పరిసరాలు, శ్రీనివాసనగర్ ప్రాంతాల్లో విద్యుత్‌కు అంతరాయం ఉంటుందని, విని యోగదారులు గమనించాలని కోరారు.

11న ఉగాది పురస్కారాల ప్రదానోత్సవం

కాచిగూడ: స్త్రీ హస్తిన మహిళామండలి ఆధ్వ ర్యంలో ఏప్రిల్ 11న సాయంత్రం ఆదర్శనగ ర్‌లోని బిర్లా ప్లానిటోరియంలో ఉగాది పుర స్కారాల ప్రదానోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకురాలు డాక్టర్ ఎర్రం పూర్ణశాంతి గుప్త తెలిపారు. శుక్రవారం కాచిగూడలో ఆమె మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర వైశ్య కార్పొరే షన్ చైర్‌పర్సన్‌గా నియమితులైన కల్వ సుజా తకు అభినందన సత్కారం ఉంటుందని తెలిపారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం



గుర్తుతెలియని మృతదేహం

కాచిగూడ: గుర్తు తెలియని మృతదేహం లభ్యమైన ఘటన కాచి గూడ పోలీస్‌స్టేషన్ పరి ధిలో జరిగింది. ఎస్ఐ డి.సుభాష్ తెలిపిన వివ రాల ప్రకారం... కాచి గూడ రైల్వే పార్సిల్ ఆఫీస్ రోడ్డులో రైల్వే క్వార్టర్స్ ఫుట్‌పాత్‌పై గుర్తుతెలియని వ్యక్తి (50) మృతి చెంది ఉన్నాడు. సమాచారం తెలు సుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రి మార్చురికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థినులకు పుస్తకాలు, పండ్లు పంపిణీ

ముషీరాబాద్: మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్ ఆధ్వర్యంలో శుక్రవారం భోలక్‌పూర్‌లోని ప్రభుత్వ బాలికల వసతి గృహంలో గుడ్‌ఫ్రై డేను పురస్కరించుకొని విద్యార్థినులకు పండ్లు, పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్ డైరెక్టర్ పద్మాకమలాకర్ మాట్లాడుతూ గుడ్ ఫ్రైడే ప్రాముఖ్యతను వివరించారు. ప్రేమ, దయ, క్షమాపణ గుణాలు అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి, జ్యోతిరాజా, హాస్టల్ వార్డెన్ భానుప్రియ తదిత రులు పాల్గొన్నారు.

కిషన్‌రెడ్డిని మరోసారి గెలిపించాలి

కాచిగూడ డివిజన్‌లో కావ్యాకిషన్‌రెడ్డి ప్రచారం



కాచిగూడలో ప్రచారం నిర్వహిస్తున్న కావ్యాకిషన్‌రెడ్డి

కాచిగూడ: సికింద్రాబాద్ లోక్‌సభ నియోజ కవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా మరోసారి పోటీచేస్తున్న కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని అటల్ బిహారి వాజ్‌పేయి ఫౌండేషన్ చైర్‌పర్సన్, కిషన్‌రెడ్డి భార్య జి.కావ్యా కిషన్‌రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కాచిగూడ డివిజన్‌లోని పలు ప్రాంతాలు, అపార్ట్‌మెంట్లలో కార్పొ రేటర్ కన్నె ఉమారమేష్‌యాదవ్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మోదీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరప త్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నేతలు కన్నె రమేష్‌యాదవ్, ఎ.సూ ర్యప్రకాష్ సింగ్, కృష్ణ కుమార్, శీర్‌సాగర్, హజారిబాబు, అశోక్ కులకర్ణి, మల్లికార్జున్, బల్వీర్, సురేష్, బి.భీమ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

5న కిరణ్ సంస్మరణ సభ



వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

ముషీరాబాద్: ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్(ఐఎఫ్‌టీయూ), ప్రోగ్రె సివ్ ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూని యన్(బి-2540) హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో వి.కిరణ్ సంస్మరణ సభ ఏప్రిల్ 5న బాగ్‌లిం గంపల్లిలోని సుందరయ్య కళా నిలయంలో నిర్వహిస్తున్నట్లు ఎస్.ఎల్.పద్మ తెలిపారు. శుక్రవారం విద్యానగర్‌లోని మార్క్స్ భవ న్‌లో సంస్మరణ సభ పోస్టర్‌ను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్య శ్రామికుడిగా, కార్మికవర్గ నాయకు డిగా, ఐఎఫ్‌టీయూ, ఆటో కార్మిక సంఘాల నాయకుడిగా పనిచేసిన కిరణ్ మార్చి 21న మరణించారన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎ ఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూ ర్యం, ఎం.హన్మేష్, వి.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సాహితీవేత్తలు భవిష్యత్ దర్శనం చేయాలి



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఇనాక్

చిక్కడపలి: సాహితీవేత్తలు వర్ధమాన సంఘ టనలపై స్పందించడంలోపాటు భవిష్యత్ దర్శనంతో రచనలు చేయాలని శ్రీ వేంకటే శ్వర విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. శుక్రవారం త్యాగరాయగానసభ కళా సుబ్బారావు కళావేదికలో ద్రావిడ విశ్వవి ద్యాలయం ఉపకులపతి ఆచార్య కొల కలూరి మధుజ్యోతి రచించిన ‘ఆచార్య కొలకలూరి ఇనాక్ సాహిత్య సృష్టి, దృష్టి’ గ్రంథాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లా డారు. మనిషిలో దైవత్వాన్ని చూడటమే తన సాహిత్య లక్షణమన్నారు. ఈ కార్యక్రం లో ప్రముఖులు వీడీ రాజగోపాల్, చక్రపాణి, గుండవరపు గీతాదేవి, శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

‘ఆన్‌లైన్‌లో ఇంటర్ అడ్మిషన్లు చేపట్టాలి’

కాచిగూడ: రాష్ట్రంలో జరుగుతున్న కార్పొ రేట్ ఇంటర్ కాలేజీల అడ్మిషన్ల దందాపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని బీసీ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం కాచిగూడలో ఆయన విలేకరులతో మాట్లా డుతూ 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభానికి మరో రెండునెలల సమయం ఉన్నప్పటికీ కార్పొరేట్ కళాశాలలు ఇప్పటికే 90 శాతం అడ్మిషన్లను పూర్తి చేశాయని పేర్కొన్నారు. అక్రమాలను అరికట్టేందుకు ఆన్‌లైన్ ద్వారా అడ్మిషన్లు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అక్రమంగా చేప ట్టిన అడ్మిషన్లను రద్దు చేయాలన్నారు. కార్పొరేట్, ప్రైవేట్ కాలేజీల్లో ఫీజుల నియం త్రణ చట్టాన్ని అమలు చేయాలని, లేనిపక్షం లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్య క్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో ఇం టర్ బోర్డు కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో వినోద్, వంశీ, హరీష్, శేఖర్, రఘు, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ‘డయల్ యువర్ ఆర్టీసీ డీఎం’

కాచిగూడ: ప్రయాణికుల సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నట్లు ఆర్టీసీ బర్కత్‌పుర డిపో మేనే జర్ ఎం.వేణుగోపాల్ తెలిపారు. శనివారం(నేడు) మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు ఆర్టీసీ ‘డయల్ యువర్ డీఎం’కా ర్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. బర్కత్‌పుర డిపో పరి ధిలో బస్సులకు సంబంధించి ఏవైనా సమస్యలుంటే తెలిపాలని కోరారు. మరిన్ని వివరాలకు సెల్: 90004 06069 నంబర్‌లో సం ప్రదించాలన్నారు.

చెప్పల్‌బజార్‌లో వాల్వుకు మరమ్మతులు

కాచిగూడ: చెప్పల్‌బజార్‌లో మంచినీటి సమస్యను పరిష్కరిం చాలని కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమారమేష్ యాదవ్ జల మండలి అధికారులకు సూచించారు. చెప్పల్‌బజార్‌లో వాల్వు చెడిపోయి మంచినీటి సమస్య తీవ్రమైందని, దీంతో ప్రజలు నీటి కోసం ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. శుక్రవారం సమ స్యను జలమండలి ఏఈ భావన, సిబ్బంది దృష్టికి తీసుకువెళ్లగా అధికారులు వెంటనే వాల్వు సమస్యను పరిష్కరించారు. కార్య క్రమంలో బీజేపీ నేతలు కన్నె రమేష్‌యాదవ్, బి.భీమ్‌రాజ్, ఎస్. రవియాదవ్, మల్లిఖార్జున్, రమాదేవి, సత్యనారాయణ, సంతోష్, ఓంప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

హామీలు నెరవేరుస్తున్న సీఎం రేవంత్



సీఎం రేవంత్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న పాక జ్ఞానేశ్వరి, షబ్బీర్ అలీ

చిక్కడపల్లి: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో మాజీమంత్రి షబ్బీర్ అలీతో కలిసి మహిళా కాంగ్రెస్ రాష్ట్ర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాక జ్ఞానేశ్వరి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆమె గాంధీనగర్‌లో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ప్రజాసంక్షేమానికి పెద్దపీట వేస్తూ రేవంత్‌రెడ్డి హామీలను నెరవేరుస్తున్నారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అధిక స్థానాలను కైవసం చేసుకోవడం ఖాయమని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈబీసీ కార్పొరేషన్‌లో మహిళలకు అవకాశం కల్పించాలి



లతారెడ్డిని అభినందిస్తున్న భాగ్యలక్ష్మీ

కాచిగూడ: ఈబీసీ కార్పొరే షన్‌కు చైర్మన్, పాలకమం డలిని ప్రకటించి, మహిళ లకు అవకాశం కల్పించాలని ఓబీసీ సెంట్రల్ కమిటీ చైర్ పర్సన్ ఎం.భాగ్యలక్ష్మీ కాం గ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈబీసీ కార్పొరేషన్ ఏర్పాటు కోసం గత 15 సం వత్సరాలుగా ఈబీసీ సెంట్రల్ కమిటీ చైర్‌పర్సన్ చెప్యాల లతా రెడ్డి ఎంతో పోరాటం చేశారని అన్నారు. శుక్రవారం కాచిగూ డలోని ఈబీసీ కార్యాలయంలో లతారెడ్డిని ఆమె ఘనంగా సత్క రించారు. రేవంత్‌రెడ్డి మహిళలను గుర్తించి ప్రభుత్వంలో, పార్టీలో అవకాశాలు కల్పించాలని కోరారు.

మజ్జిగ కేంద్రం ఏర్పాటు



రాంనగర్‌లో మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

ముషీరాబాద్: వేసవితాపాన్ని దృష్టిలో పెట్టుకొని పాదచారుల దాహార్తిని తీర్చేందుకు రాంనగర్ మీసేవా కేంద్రం వద్ద సయ్యద్ అస్లాం నేతృత్వంలో శుక్రవారం మజ్జిగ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గురుచరణ్‌సింగ్, నాగులు తదితరులు పాల్గొన్నారు.

మోదీవి అణచివేత రాజకీయాలు

ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ దిడ్డి సుధాకర్



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దిడ్డి సుధాకర్ తదితరులు

కవాడిగూడ: ప్రజాస్వామ్యబద్ధంగా ప్రతిపక్షాలకు సమాధానం చెప్పలేక ప్రధాని మోదీ అణచివేత రాజకీయాలు చేస్తూ దర్యాప్తు సంస్థల ముసుగులో ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆరోపించారు. నకిలీ కేసులు బనాయించి చట్టవిరుద్ధంగా అరెస్టు చేసిన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో రూపొందించిన చలో ఢిల్లీ పోస్టర్‌ను శుక్రవారం లిబర్టీలోని రాష్ట్ర కార్యాలయంలో ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య ప్రక్రియకు భయపడి బీజేపీ అప్రకటిత ఎమర్జెన్సీ విధించార న్నారు. ఈ కార్యక్రమంలో ఆప్ కోర్ కమిటీ సభ్యులు రాముగౌడ్, మహిళా విభాగం అధ్యక్ష, కార్యదర్శులు హేమా జిల్లోజు, నర్సింగ్ యమునాగౌడ్, అధికార ప్రతినిధి జావేద్ షరీఫ్, దివ్యాంగ విభాగం కన్వీనర్ దర్శనం రమేష్, నేతలు కె.శ్రీనివాస్, మౌనిత తదితరులు పాల్గొన్నారు.

‘అబద్ధపు ప్రచారాన్ని మానుకోవాలి’



చెరుకు రాంచందర్

కవాడిగూడ: రాష్ట్రంలోని మాలల జనా భాపై కొంతమంది మాదిగ నేతలు చేస్తున్న అబద్ధపు ప్రచారాన్ని మానుకో వాలని రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెరుకు రాంచందర్ అన్నారు. దళిత జనాభాలో మాదిగలతో పోలిస్తే మాలలు తక్కువగా ఉంటారని ఇటీవల ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి, తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెల కాంతం అనడాన్ని ఆయన ఒక ప్రకటనలో ఖండించారు. రాజకీయ లబ్ధి కోసం రోజుకో పార్టీ మారుతూ ప్రజలకు తప్పుడు సంకేతాలు పంపుతున్నారని ఆరోపించారు. మాలలు బాగుపడితే ఓర్వలేని మాదిగ రాజకీయ నాయకులు తమ వైఖరిని మార్చుకోవాలని అన్నారు.